ప్రజాశక్తి
బుధవారం 24 మే 2023
5
పార్వతీపురం మన్యం



క్లీన్ పార్వతీపురానికి సహకారం : కలెక్టర్

కలెక్టర్‌ను కలిసిన క్లీన్ పార్వతీపురం వాలంటీర్లు

పార్వతీపురం : క్లీన్ పార్వతీపురం కార్యక్రమానికి తన సహకారం ఉంటుందని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ఈమేరకు జట్టు ఆశ్రమ నిర్వాహకులు పద్మజ ఆధ్వర్యంలో క్లీన్ పార్వతీపురం వాలంటీర్లు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మజ క్లీన్ పార్వతీపురం కోసం చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ క్లీన్ పార్వతీపురం కార్యక్రమానికి తన సహకారం ఉంటుందని తెలిపారు.

ఆర్‌బికెల ద్వారా విత్తనాలు

ప్రజాశక్తి-కలెక్టరేట్

వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు సరిపడా విత్తనాలు పంపిణీకి ముందస్తుగా జూన్ 3లోగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వ్యవసాయ, అనుబంధశాఖల మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల ఖరీఫ్ సీజన్ తొలకరి పనులు ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రతి రైతు భరోసా కేంద్రం నుంచి రైతుల డిమాండ్ మేరకు విత్తనాలను, ఎరువులను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మొక్కజొన్న రైతులు పండించిన పంటకు జూన్ మొదటి వారంలోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. వైయస్సార్ యాత్ర సేవా పథకం కింద గ్రామస్థాయిలో రైతు గ్రూపులకు ఆధునిక యంత్రాలు, ఉపకరణాలు రాయితీపై అందించి రైతు ఆదాయ మార్గాలకు పెంపొందించేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న షెడ్యూల్ కులాల రైతులను గుర్తించి రాయితీని వర్తింపజేయాలని ఎస్‌సి కార్పొరేషన్ ఇడి ఎం.సుధారాణిని ఆదేశించారు. జిల్లాలో పాడి పశువుల అభివృద్ధి, పాల ఉత్పత్తులు పెంచేందుకు అవసరమైన పోషణకు, పశుగ్రాసాలకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆరిక ఈశ్వరరావును ఆదేశించారు. ఫిష్ ఆంధ్రా దుకాణాలకు రాయితీపై రుణాలు మంజూరుకు మిగిలిన లబ్ధిదారుల వివరాలు బ్యాంకర్లకు అందజేయాలని మత్స్య శాఖ అధికారులు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా మత్స్యశాఖ అధికారి వి.తిరుపతయ్య, జిల్లా ఉద్యానవన అధికారి యబవిఎస్ఎన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్

ప్రజాశక్తి - సీతంపేట

గిరిజన సంక్షేమశాఖలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది బదిలీల ప్రక్రియను నిర్వహించేందుకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా ఉపసంచాలకులు బి నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బదిలీ ప్రక్రియ ఈనెల 22 నుంచి 31లోగా నిర్వహించబడునన్నారు. ఏప్రిల్ 30 నాటికి ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఒకే ప్రదేశంలో రెండేళ్లసర్వీస్ పూర్తి చేసుకున్న వారికి రిక్వెస్ట్ మేరకు బదిలీ చేయుటకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 23 నుంచి 25 వరకు సాయంత్రం 3.30గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బదిలీలు చేసుకున్న దరఖాస్తులను ఈనెల 26న పరిశీలిస్తామన్నారు. తాత్కాలిక మెరిట్ లిస్టు ఈనెల 27న ప్రదర్శిస్తామని, 28న అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. తుది జాబితా ఈనెల 29న ప్రకటించి, 30,31 తేదీన కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

విద్యార్థులకు ఆటలు, నృత్యంపై శిక్షణ

పాలకొండ రూరల్: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం 16వ రోజున డ్రాయింగ్ మాష్టర్ జి.మురళి విద్యార్థులకు ఆటలు, డాన్స్ నేర్పించారు. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బుధవారం పాటల పోటీ ఉంటుందని గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు తెలిపారు. వీరితో పాటు సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

మరుగు కోసం పరుగు

- కనీస వసతులకు నోచుకోని జిల్లా కార్యాలయాలు
- జిల్లా ఏర్పాటై ఏడాదైనా కానరాని మౌలిక వసతులు
- కార్యాలయాల ఆవరణలోనే చెత్త కుప్పలు

పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటై ఏడాది పూర్తయింది. అయితే పలు శాఖల కార్యాలయాల్లో కనీస సౌకర్యాల్లేక అటు అధికారులు, ఇటు సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. ఆఖరుకు మరుగు కోసం సమీపాన ఉన్న ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు పరుగులు తీయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇక మహిళా అధికారులు, సిబ్బంది పరిస్థితి అయితే చెప్పలేనిది. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజానీకం కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు. సాక్ష్యాత్తూ జిల్లా అధికారుల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుల పరిస్థితి ఇంకా చెప్పాల్సిన అవసరం లేదు.

ప్రజాశక్తి - కలెక్టరేట్

పార్వతీపురం మన్యం జిల్లా గతేడాది ఏప్రిల్ 4న ఏర్పాటైంది. జిల్లా కేంద్రంలో అన్నిశాఖల నిర్వాహణ కోసం స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఆర్‌సిఎం పాఠశాలను జిల్లా కార్యాలయాల సముదాయంగా ఏర్పాటు చేశారు. ఇక్కడే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ, మలేరియా నివారణ, సాంఘిక సంక్షేమ శాఖ, క్రీడా సాధికారిక సంస్థ, ఉద్యాన శాఖ తదితర పలుశాఖల కార్యాలయాలు ఉన్నాయి. దీంతో ఇక్కడకు నిత్యం అనేక రకాల అవసరాల కోసం ప్రజలు వస్తూ పోతుంటారు. జిల్లా కార్యాలయాల్లో నిర్వహించే సమావేశాలకు మండల స్థాయి అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు రావాల్సి వస్తుంది. నిత్యం వందలాది మంది ప్రజలు, సిబ్బంది వచ్చి పోయే ఈ కార్యాలయాల ప్రాంగణంలో మరుగుదొడ్లు సదుపాయం లేదు. ఇదివరకే నిర్వహించిన పాఠశాల మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వాటికి సరైన నిర్వహణ లేక దుర్గంధ భరితంగా మారి అధ్వాన స్థితికి చేరుకున్నాయి. ఈ కార్యాలయంలో పనిచేసే అధికారులు, సిబ్బంది మలవిసర్జన, ఇతర అవసరాల కోసం తమ ఇళ్లకు, దగ్గరలోని బహిరంగ ప్రదేశాలకు వెళ్లగా, దూర ప్రాంతాల నుండి వచ్చే సిబ్బంది, ప్రజలు స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్‌లోని మరుగుదొడ్లు, బహిరంగ ప్రదేశాలను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. వైద్య, ఆరోగ్యశాఖ, జిల్లా విద్యాశాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలకు వచ్చే మహిళలు మరుగుదొడ్లు లేక నానా అవస్థలు పడుతున్నారు. ఇన్ని అవస్థలుపడి అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది.

ఎక్కడికక్కడ చెత్తకుప్పలు

జిల్లా కార్యాలయాల సముదాయంలో చెత్త పేరుకు పోయి ఉంది. వాహనా లను పార్కింగ్ చేసే ప్రదేశంలోనే చెత్తకుప్పలు ఎక్కడికక్కడ దర్శనమిస్తున్నాయి. కుక్కలు, పందులు చేరి వాటిని చెల్లాచెదురు చేస్తూ కార్యాలయ సముదాయాన్ని చెత్తమయం చేస్తున్నాయి.

పూర్తిగా మరుగుదొడ్లుకు నోచుకోని కార్యాలయాలు

పాత ఆర్డీవో కార్యాలయంలో జిల్లా పౌర సరఫరాలు, జిల్లా సర్వేయర్ కార్యాలయాలు ఏర్పాటు చేశారు. అయితే ఈ కార్యాలయాలకు మరుగుదొడ్లు పూర్తిగా లేవు. దీంతో అధికారులు, సిబ్బంది తీవ్ర అవస్థలుపడుతున్నారు. ఈ కార్యాలయాల్లో పనిచేసే మహిళా సిబ్బంది అవస్థలు వర్ణణాతీతం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి జిల్లా కార్యాలయాల్లో మరుగుదొడ్ల ఏర్పాటు చేసి అధికారులకు, సిబ్బందికి, నిత్యం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కనీస వసతులు కల్పించాలని, కార్యాలయ ప్రాంగణంలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రత పాటించాలని, ప్రస్తుతానికి ఉన్న కొన్ని మరుగుదొడ్లనైనా శుభ్రం చేయించి, సరైన నిర్వహణతో అందరికీ ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజలు కోరుతున్నారు.

జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం

మరుగుదొడ్లు లేకపోవడం ఇబ్బందిగా ఉంది

మా ఊరు పాఠశాలను విలీనం చేయకూడదని గ్రామస్తులతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వెళ్లాం. జిల్లా విద్యాశాఖ అధికారి లేకపోవడంతో సుమారు రెండు గంటలు వేచి ఉండాల్సి వచ్చింది. ఆ సమయంలో ఆ కార్యాలయంలో మరుగుదొడ్లు లేకపోవడం ఎంతో ఇబ్బంది కలిగింది. ప్రజలు నిత్యం పనులు కోసం వచ్చి ప్రభుత్వ కార్యాలయాల్లో కొన్నిసార్లు చాలా సమయం వరకు వేచి ఉండాల్సి వస్తుంది. అటువంటి సమయంలో మంచినీరు, మరుగుదొడ్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి.

బంటు శిరీష్,
బంటువానివలస

మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయి

ఉపాధి హామీ పని నిమిత్తం డ్వామా కార్యాలయానికి వెళ్లగా, మూత్ర విసర్జన కోసం అక్కడ మరుగుదొడ్లులోకి వెళ్లగా, పరమ అధ్వానంగా ఉన్నాయి. దుర్గంధ భరితంగా ఉన్నాయి. అధికారులు స్పందించి కార్యాలయాలకు వచ్చి వారికి కనీస మరుగుదొడ్లు, వేచి ఉండడానికి బెంచీలు ఏర్పాటు చేయాలి.

శివకుమార్,
అడ్డాపుశీల.

అధ్వాన్నంగా ఉన్న మరుగుదొడ్డి

కనీస వసతులు కల్పించాలి

జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో మౌలిక వసతులు కల్పించాలి. కనీస అవసరాలు సౌకర్యాల కోసం ఎటువంటి ఏర్పాట్లు లేకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించకపోవడం దారుణం.

పాలక రంజిత్ కుమార్,
పార్వతీపురం.

రూ.2వేలు నోట్లు మార్చేందుకు వచ్చిన ఖాతాదారులు

రూ.2వేల నోట్లు మార్చేందుకు బ్యాంకుల వద్ద రద్దీ

ప్రజాశక్తి - వీరఘట్టం

రూ.2వేలు నోటును మార్చుకొనేందుకు మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకుతో పాటు యూనియన్ బ్యాంక్, ఎపిజివిబిల వద్ద మంగళవారం ఖాతాదారులు పెద్దసంఖ్యలో చేరుకోవడంతో బ్యాంకులు కిక్కిరిసిపోయాయి. రిజర్వ్ బ్యాంకు ఆదేశాలు తమ వద్ద ఉన్న రూ.2వేలు నోట్లను బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని సూచించడంతో వివిధ ప్రాంతాలకు చెందిన ఖాతాదారులు బ్యాంకుల వద్దకు అధిక సంఖ్యలో చేరుకున్నారు.

పుస్తకాల వివరాలు అడిగి తెలుసుకుంటున్న సబ్‌కలెక్టర్

పాఠ్యపుస్తకాల పరిశీలన

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ఎంఆర్‌సి భవనానికి కొత్తగా వచ్చిన పాఠ్యపుస్తకాలను పాలకొండ సబ్ కలెక్టర్ నూరల్‌కమర్ మంగళవారం పరిశీలించారు. పుస్తకాలు ఎన్ని వచ్చాయని ఎంఇఒ ఆనందరావును ప్రశ్నించారు. ఒకటి నుండి 10 తరగతి వరకు పాఠ్యపుస్తకాలు మొదటి విడత లక్షా13,000 రావాల్సి ఉండగా, 40,812 పుస్తకాలు వచ్చాయని తెలిపారు. రెండో విడత మిగతావి వస్తాయని వివరించారు. ఆ పుస్తకాలు పూర్తిగా వచ్చేలా, విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించారు.

ఏకలవ్యలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ఐటిడిఎ పరిధిలో గురుకులాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెళియాపుట్టి, భామిని, ఏకలవ్య కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఎ పిఒ కల్పనా కుమారి ఒక ప్రకటనలో తెలిపారు, పదో తరగతి ఉత్తీర్ణత చెందిన విద్యార్థులు, WWw.aptwguruku-lam. ap.gov.in వెబ్ సైటుకు ఈనెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మెరిట్ మార్కులు ఆధారంగా సీట్లు ఇవ్వబడును తెలిపారు. కౌన్సిలింగ్ జూన్ 9 భామిని ఏకలవ్య పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్టు తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఐటిడిఎ పిఒలు

ఐదు రోడ్లకు అనుమతులు మంజూరు

ప్రజాశక్తి - కలెక్టరేట్

జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీ ఐదు రహదారుల నిర్మాణానికి అటవీ ప్రాంతంలో అవసరమైన స్థలానికి అటవీ అనుమతులు మంజూరు చేసింది. కలెక్టర్ నిశాంత్ కుమార్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో మంగళవారం జరిగింది. సీతంపేట, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో నిర్మిస్తున్న రహదారులకు అవసరమైన అటవీ స్థలానికి అనుమతులు మంజూరు చేయాలని నిర్ణయించింది. రెవెన్యూ, గిరిజన సంక్షేమ, అటవీ శాఖ అధికారులు రహదారి నిర్మిస్తున్న ప్రాంతాలను పరిశీలించి, మారుమూల గ్రామాల గిరిజనులకు వాటి అవసరాన్ని గుర్తించి సిఫార్సు చేశారు. మంగళవారం జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీలో విస్తృతంగా చర్చించి అనుమతులు మంజూరు చేశారు. ఈ రహదారులను ఆర్‌సిపిఎల్‌డబ్ల్యుఇఎ కార్యక్రమంలో నిర్మించేందుకు ప్రతిపాదించారు. ఇందులో సీతంపేటలో పుతికవలస రహదారి నుంచి ద్వారబంధం వరకు ఐదు కిలోమీటర్ల మేర రహదారిని రూ.3.02 కోట్లతోను, కురుపాం మండలం ఆవిరి ఆర్ అండ్ బి రోడ్ నుంచి మర్రిపాడు ఆర్ అండ్ బి రోడ్ వరకు మండల సరిహద్దు వరకు 6.80 కిలో మీటర్ల రహదారిని రూ.4.67 కోట్లతో, అవిరి ఆర్ అండ్ బి రోడ్ జంక్షన్ నుంచి దిమ్మిడిజోల వరకు (మండల సరిహద్దు వరకు) ఆరు కిలో మీటర్ల రహదారిని రూ.4.66 కోట్లతో, అంటిజోల నుంచి మనిగ వరకు (మండల సరిహద్దు వరకు) 2.30 కిలో మీటర్ల రహదారిని రూ.1.58 కోట్లతోను, గుమ్మలక్ష్మీపురం మండలం దేరువాడ నుంచి వనకాబడి వరకు 2.80 కిలో మీటర్ల రహదారిని రూ.2.63 కోట్లతో నిర్మించేందుకు ప్రతిపాదించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, సీతంపేట ఐటిడిఎ పిఒ కల్పనా కుమారి, డిఎఫ్ఒ జిఎపి ప్రసూన, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ, ఇఇ ఎస్.రాధారాణి, ఇతర కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

పార్వతీపురం : ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో జిల్లాలోని ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. మక్కువ మండలం మునక్కాయవలస, సాలూరు మండలం పురోహితునివలస, భామిని, కురుపాం మండలాల ఆదర్శ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్లైన్ ద్వారా ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి, గ్రూపుల్లో ఉచిత విద్య అందించనున్నామనితెలిపారు. ఆదర్శ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం బోధనగా ఉందన్నారు. ఈ పాఠశాలల్లో విద్యను అభ్యసిందుకు ఎటువంటి ఫీజులు వసూలు చేయడం జరగదని ఆయన పేర్కొన్నారు.

ప్రవేశ అర్హతలు

జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు వివరాలతో కూడిన సమాచారానికి https://apms.apcfss.in https://cse.ap.gov.in వెబ్ సైట్‌ను సందర్శించవచ్చని అన్నారు. అభ్యర్థులు వచ్చే జూన్ 7లోగా రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఒసి, బిసి, ఇడబ్ల్యుఎస్‌కు రూ.200, ఎస్‌సి, ఎస్టీ అభ్యర్థులు రూ.150 రుసుము చెల్లించాలని తెలిపారు. అభ్యర్థులకు ఒక నెంబర్ కేటాయిస్తామని, కేటాయించిన నెంబర్ ద్వారా https://apms.apcfss.in, https://cse.ap.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు పదవ తరగతిలో పొందిన మార్కులు, మెరిట్, రిజర్వేషన్ రూల్స్ ప్రకారం అవకాశం కల్పిస్తామన్నారు. వివరాలకు ఆదర్శ పాఠశాలల ప్రదానోపాద్యాయులు, జిల్లా విద్యాశాఖ, మండల విద్యాశాఖాధికారులను సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సప్లిమెంటరీ పరీక్షలో అందరూ ఉత్తీర్ణులవ్వాలి

సీతంపేట : టెన్త్‌లో తప్పిన విద్యార్థులు జూన్ రెండు నుంచి జరగబోయే సప్లిమెంటరీ పరీక్షల్లో బాగా రాసి అందరూ ఉత్తీర్ణత చెందేలా చర్యలు తీసుకోవాలని, అందుకు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని గిరిజన సంక్షేమశాఖ డిడి బి.సూర్యనారాయణ అన్నారు. మండలంలోని మల్లి, హడ్డుబంగిలో సప్లిమెంటరీ పరీక్షల శిక్షణ కేంద్రాలను మంగళవారం ఆయన తనిఖీ చేపట్టారు. టెన్త్ ప్రత్యేక తరగతులను ఈనెల 25, 27, 29 తేదీల్లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి విద్యార్థులను సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధం చేయాల్సిందిగా ఆదేశించారు. అలాగే శిలగాం, లోవగూడ, అక్కన్నగూడ జిపిఎస్ పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. పాఠశాలల పున: ప్రారంభం నాటికే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎటిడబ్ల్యుఒ మంగవేణి, హెచ్ఎంలు ఉమావాణి, పాలక నారాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గిరిజన సంఘం నాయకులు

16,17 తేదీల్లో ఎపి గిరిజనసంఘం జిల్లా మహాసభలు

ప్రజాశక్తి - సాలూరురూరల్

గిరిజన సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న ఎపి గిరిజన సంఘం జిల్లా మహాసభలు కురుపాంలో జూన్ 16, 17 తేదీల్లో జరుగుతాయని ఎపి గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు గెమ్మిలి తిరుపతి తెలిపారు. మంగళవార మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిస్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 45 ఏళ్లు అవుతున్నా గిరిజనుల అభివృద్ధి మాత్రం ముందుకు పోవడంలేదన్నారు. రోడ్లు, మంచినీటి సౌకర్యం మౌలిక సౌకర్యాలు అందడం లేదని, వైద్యం కోసం నిరంతరం పదులు కిలోమీటర్లు డోలీలు కట్టి తీసుకురావాల్సిన పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున అన్ని గిరిజన గ్రామాలకు రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో విద్య సక్రమంగా అందక పిల్లలు పశువులు కాపరులుగా మారిపోతున్న పరిస్థితి ఉందని, ఈ పరిస్థితిని మార్చాలని డిమాండ్ చేశారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలిచ్చి, హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ గ్రామాలుగా గుర్తించి ప్రకటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధిలో ఉన్న బోయ వాల్మీకులను గిరిజనుల్లో కలపాలని తీర్మానించడం సరికాదని, ఈ తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అటవీ ప్రాంతంలో ఉన్న మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని, అడవులను కాపాడాలని గిరిజనుల జీవితాన్ని నాశనం చేయొద్దని తెలిపారు. ఈ మహాసభల్లో మండలాల్లోనూ, జిల్లాలో ఉన్న సమస్యలన్నింటిపై చర్చించి భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మహాసభలను అన్ని విధాలా సహకరించి జయప్రదం చేయాలని కోరారు తెలిపారు. సమావేశంలో గిరిజన సంఘం జిల్లా సహ కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు, సూకూరు గంగయ్య, చింత జోగయ్య, మురళి, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు నిధులు కేటాయించాలి

ఐటిడిఎ పిఒకు ఎమ్మెల్సీ వినతి

ప్రజాశక్తి - పాలకొండ

మండలంలోని లుంబూరు నుండి కోటిపల్లి మధ్య సుమారుగా 4 కిలోమీటర్లు మేర కొత్త రోడ్ వేసేందుకు నిధులు మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్సీ పి.విక్రాంత్ ఐటిడిఎ పిఒ కల్పనాకుమారికి మంగళవారం వినతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల మధ్య రోడ్డు వేస్తే ఈ ప్రాంత ప్రజలు, రైతుల ఎన్నో ఏళ్ల చిరకాల ఆకాంక్ష నెరవేరుతుం దన్నారు. ఈ రోడ్ వల్ల మండల కేంద్రమైన పాలకొండ నుండి పెదకోటి పల్లి, చిన్న కోటిపల్లి, గుడివాడ, లుంబూరు గ్రామాల మధ్య ప్రజా రవాణా, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా చాలా సులభతరమవుతుం దన్నారు. అలాగే ఆ గ్రామాలతో పాటుగా మల్లివీడు, చంద్రయ్య వలస, ఎరకం పేట, గ్రామాలకు పాలకొండకు మధ్య సుమారుగా 6 నుంచి 7 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ వెంట లుంబూరు గ్రామ సర్పంచ్ తిర్లంగి ఉపేంద్ర కుమార్, కోటిపల్లి సర్పంచ్ ప్రతినిధి విజయ్ కుమార్ ఉన్నారు.

పిఒకు వినతిని అందజేస్తున్న ఎమ్మెల్సీ, సర్పంచులు

పారిశుధ్యం మెరుగుపర్చాలి

పాలకొండ: నగర పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ మెరుగుపర్చాలని రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి జి.నాగరాజు శానిటరీ సెక్రటరీలను, శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన స్థానిక నగర పంచాయతీ కార్యాలయానికి విచ్చేసి సిబ్బందితో సమావేశమై పనితీరును, ఇంజనీరింగ్ పనుల వివరాలను సిబ్బందితో సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న శాశ్వత భూహక్కు కార్యక్రమంలో అర్బన్ సర్వేలో పట్టణంలోని భూములు, గృహాలు, స్థలాలు, ప్రభుత్వ స్థలాలను గుర్తించే క్రమంలో కొండవీధి చివరలో జరుగుతున్న డ్రోన్ కంట్రోల్ పాయింట్‌ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతిరోజూ ఒక్కో ట్రాక్టర్ కనీసం మూడు ట్రిప్పులు చొప్పున చెత్తను తరలించేలా చూడాలన్నారు. ప్రత్యేకంగా శానిటేషన్, తాగు నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమీషనర్‌ను ఆదేశించారు. సమావేశంలో కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావు, ఇన్‌ఛార్జి మేనేజర్ అండ్ అకౌంటెంట్ డి.బాపినాయుడు, టిపిబిఒ మూర్తి, హెల్త్ అసిస్టెంట్ కల్యాణ్‌శేఖర్, వార్డు ప్లానింగ్ సెక్రటరీలు ఆర్. సాయినాధ్, ఎన్.నాయుడు, యం. శ్రీనివాస్ పాల్గొన్నారు.

మలేరియా రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ

డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామనాథం

ప్రజాశక్తి - కురుపాం

మలేరియా రోగగ్రస్తులకు సక్రమంగా వైద్యసేవలు అందించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎన్‌విబిడిసి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామనాథం అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రి సందర్శించారు. లేబ్‌ను పరిశీలించి మలేరియా కేసుల వివరాలు లేబ్ టెక్నీషియన్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులకు అందిస్తున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారిణి డాక్టర్ ఆశకృష్ణతో మలేరియాపై చర్చించారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, మలేరియా వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అవసరమైన మందులు, దోమతెరలను పంపిణీ చేయాలన్నారు. దోమతెరల వాడకంపై గిరిజనులకు అవగాహన కల్పించాలని సూచించరాఉ. ఈ కార్యక్రమంలో మలేరియా కన్సెల్టెంట్ జి.రామచంద్ర, ఎఎంఒ సూర్యనారాయణ. డీవి రమణ, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్. నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిడి రామనాథం

విద్యుత్ కోతలపై టిడిపి నిరసనలు

మృతురాలి కుటుంబ సభ్యులకు చెక్‌ను అందజేస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

సిహెచ్‌ఒ కుటుంబానికి ఆర్థిక సాయం

పార్వతీపురం : వైద్య, ఆరోగ్య శాఖలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేస్తూ ఏప్రిల్ 24న రహదారి ప్రమాదంలో మృతి చెందిన పిన్నింటి లక్ష్మి కుటుంబానికి రూ.5,44,411 ఆర్థిక సహాయాన్ని అందించారు. మంగళవారం కలెక్టర్ నిశాంత్‌కుమార్ తన కార్యాలయంలో చెక్కును అందజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి.జగన్నాథ రావు అధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ, డాక్టర్స్ అసోసియేషన్, రాష్ట్ర సిహెచ్‌ఒల అసోసియేషన్, ఇతర సిబ్బంది, విజయనగరం జిల్లా మలేరియా అధికారి కార్యాలయ సిబ్బంది సిహెచ్‌ఒ కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ మొత్తాన్ని సమకూర్చడం జరిగింది. మానవతా దకృథంతో కుటుంబాన్ని ఆదుకోవాలని ముందుకు వచ్చిన వైద్యులు, సిబ్బంది, సంఘాలను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.జగన్నాథ రావు, ఆర్.బి.ఎస్. కె ప్రాజెక్టు అధికారి ధవళ భాస్కరరావు, ప్రోగ్రాం అధికారులు వినోద్, నవీన్ కుమార్, ఎపి ఎన్జీవోల ప్రతినిధి కిషోర్, సిహెచ్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

పార్వతీపురంరూరల్ : మండలంలోని గోపాలపురం కొత్తపోలమ్మ, పాతపోలమ్మ గ్రామ దేవత పండగ సందర్భంగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు గ్రామ సర్పంచ్ పెంట స్రవంతితో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులంతా కలిసి ఐకమత్యంతో ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెంట రమణ, వైసిపి సీనియర్ నాయకులు వి.గురురాజు, ఇ.సూర్యనారాయణ, పి.భాను ప్రకాష్, ఎస్.ప్రకాష్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి నోవరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట విత్తనాల ప్రయోజనాలపై అవగాహన

బలిజిపేట : మండలంలోని చాకరాపల్లిలో పచ్చి రొట్ట విత్తనాలు - ప్రయోజనాలపై రైతులకు మండల వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్ అవగాహన కల్పించారు. పచ్చిరొట్ట విత్తనాలు వేసుకొని 30-45 రోజుల్లో లేదా పూత దశ లో భూమిలో కలియ దున్నాలన్నారు. ఇలా చేయడం వల్ల 9-10 టన్నుల పచ్చిరొట్ట మన నెలకు అందడం వల్ల భూసారం పెరుగుతుందన్నారు. నేల ఉత్పాదకత పెరుగుతుందని, నేల గుల్ల బారి చౌడు విరిగిపోతుందని తెలిపారు. కలుపును అదుపులో ఉంచుతుందని, నెలలో నీరు ఇంకే గుణం పెరుగుతుందన్నారు. వీటిని భూమిలో కలియ దున్నడం వల్ల వచ్చే భూసారంతో 5-10శాతం రసాయనిక ఎరువులవాడకం తగ్గించుకోవాలని సూచించారు.

పండగకు భారీ బందో బస్తు

బలిజిపేట : మండలంలోని వెంగాపురంలో జరుగుతున్న పండగకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై ఎం.ప్రశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం ఘటాలు తిరిగే సమయంలోనూ, ఊరేగింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇతర పోలీస్ సిబ్బందిని వినియోగించుకొని లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా జాగ్రత్త తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామస్థాయిలో పండగ నిర్వహణ ఆ గ్రామ సర్పంచ్ గులిపల్లి అమ్మడమ్మ, ఎంపిటిసి సభ్యులు గులిపల్లి మురళి సమక్షంలో ఊరేగింపులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ ప్రసాద్

నర్సరీని పరిశీలించిన ఎంపిడిఒ

సీతానగరం : మండలంలోని అంటిపేట వద్దనున్న నర్సరీని మంగళవారం ఎంపిడిఒ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంపకం సంరక్షణ బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. అనంతరం ఉపాధి పనులు పరిశీలించారు. ఉపాధి పనులు కొలతల ప్రకారం కూలీలు పని చేయాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

జోగింపేటలో పారిశుధ్య పనులు

సీతానగరం : మండలంలోని జోగుపేటలో సర్పంచ్ కె.సింహాచలం ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా కాలువల్లో పూడిక తీతల గీతలో చేయించారు. దోమల నివారణకు స్ప్రేయింగ్ చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో పశు వైద్యాధికారి మృతి

మక్కువ : మండలంలోని శంబర పశు వైద్యశాలలో పనిచేస్తున్న పశు వైద్యాధికారి జి.రత్నకిషోర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. రత్నకిశోర్‌కు ఇటీవల వివాహం కూడా జరిగింది. పశువైద్యాధికారి మృతి చెందడంతో భార్య, తల్లిదండ్రులు కన్నీరుమున్నీరై రోధిస్తున్నారు.

ఉపాధిహామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలి

పాచిపెంట : ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేసే బాధ్యత ప్రభుత్వంతో పాటు అధికారులపైనా ఉందని సిఐటియు జిల్లా నాయకులు కె.ఈశ్వరరావు అన్నారు. మండలంలోని పనుకువలస, గుంటమామిడివలసలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్.రామారావు, సంగిరెడ్డి ఆదినారాయణ, సిహెచ్ నారాయణతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఈశ్వరరావు మాట్లాడుతూ రెండు పూటలా పని పెట్టడం కష్టంగా ఉందని, ఒక్క పూట నిర్వహించాలని డిమాండ్ చేశారు. వేసవి అలవెన్స్ తీసివేయడం, మంచినీరు, మజ్జిగ ఇవ్వకపోవడం, ప్రమాదాలు జరిగితే ప్రాథమిక చికిత్స కిట్లు లేకపోవడం, మేట్లకు ప్రోత్సాహాలు ఇవ్వకుండా చేయడం, పలుగు, పారా తదితర పనిముట్లు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ పని మాకు వద్దు బాబోయ్ అన్నట్లు కూలీలు చేత అనిపించాలని ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి కుట్రలను కూలీలంతా ఐక్యంగా ఉద్యమించి తిప్పి కొట్టాలని, భవిష్యత్తులో ఉపాధి హామీని సక్రమంగా కొనసాగించే దిశగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూలీలతో కలిసి నిరసన తెలిపారు.

పనుల వద్ద నిరసన తెలుపుతున్న వేతనదారులు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం వేస్తుందని కురుపాం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, అప్రకటిత విద్యుత్ కోతలకు నిరసనగా స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రోజురోజుకి పెరుగుతున్న నిత్యవసర ధరలతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మరోవైపు విద్యుత్ వాడకంపై ట్రూ అప్‌ఛార్జీల పేరుతో అదనపు భారం వేస్తోందని మండిపడ్డారు. నిరంతరం విద్యుత్ సరఫరా అందిస్తామని చెప్పిన జగనన్న ప్రభుత్వం ఎప్పటికప్పుడు కోతలు విధిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి పోలూరి శ్రీనివాసరావు, నాయకులు ఆరిక నరేష్, చిన్నారావు, జానకి తదితరులు ఉన్నారు.

పార్వతీపురంరూరల్ : వైసిపి అధికారం లోకి వచ్చిన నాలుగేళ్లలో ఎడా పెడా కరెంటు కోతలు విధిస్తుందని, ఇది అసమర్థ పాలనకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ ఆ పార్టీ పిలుపుమేరకు మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆ శాఖ జెఇ రామారావుకు వినతి సమర్పించారు. కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దొగ్గ మోహనరావు, జి.రవికుమార్, కౌన్సిలర్లు టి.వెంకట్రావు, బడే గౌరినాయుడు, కోల మధుసూదన్ సరిత, ఎఎంసి మాజీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, ఉదయభాను, బోను చంద్రమౌళి, పాలకొండ రాజశేఖర్, చందకదేశాలు తదితరులు పాల్గొన్నారు.

కురుపాం : కరెంటు కోతలకు, విద్యుత్‌ఛార్జీల పెంపునకు నిరసనగా స్థానిక సబ్‌స్టేషన్ వద్ద టిడిపి నాయకులు నిరసన తెలిపారు. టిడిపి మండల కన్వీనర్ కెవి కొండయ్య ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ సుకేష్ చంద్ర పండా, తెలుగుయువత మండల అధ్యక్షులు ఆరిక సాయి, టిడిపి నాయకులు కలిశెట్టి శ్రీనువాసరావు, అర్తపు మహేష్, వాసు, చంటి, అమిత్ పాల్గొన్నారు.

సీతానగరం : పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, కరెంటు కోతలు తగ్గించాలంటూ స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాలనాయుడు, నాయకులు సాల హరిగోపాల్, కొట్నాన రామకృష్ణ నాయుడు, ఉడమల సూర్యనారాయణ, పైల నాగభూషణం, సర్పంచులు జొన్నాడ తేరేజమ్మ, వాకాడ పారినాయుడు, ఎం.వెంకట నాయుడు, పెంట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీతానగ్గరం : విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

గుమ్మలక్ష్మీపురం : విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

పాచిపెంట : పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలంటూ స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మండల పార్టీ అధ్యక్షుడు పిన్నింటి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొని ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పల్లెడ ఉమామహేశ్వరరావు, పిన్నింటి ఈశ్వరరావు, కొత్తల పోలినాయుడు, దండి మోహనరావు, రౌతు తిరుపతి, ఎం.సాయిబాబా, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక కావాలి

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించి రానున్న సమావేశాలకు పరిష్కార వేదిక కావాలని ఎంపిపి కె.దీనమయ్య కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మండలంలోని 27 పంచాయతీల్లో ప్రజలకు విద్య, వైద్యం, తాగునీరు మెరుగుపర్చేందుకు అధికారులు పనిచేయాలన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఉపాధి హామీ, ఐకెపి, విద్య, ఇంజనీరింగ్, ఐసిడిఎస్, వ్యవసాయం తదితర శాఖలపై చర్చించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపిలు నిమ్మక శేఖర్, లక్ష్మణరావు, జెడ్‌పిటిసి రాధిక, బిసి రజక కార్పొరేషన్ డైరెక్టర్ జి.గిరిబాబు, ఎంపిడిఒ సాల్మన్‌రాజు, తహశీల్దార్ రాములమ్మ, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు

బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామంటూ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన ప్రకటన వెనక్కి తీసుకోవాలని చెముడుగూడ ఎంపిటిసి మండంగి రమణ డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేశారు. ఇప్పటికే గిరిజనులకు ఉన్న హక్కులు, చట్టాలు పగడ్బందీగా అమలు కావడం లేదన్నారు. గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారన్నారు. మరోవైపు ఏజెన్సీలో గిరిజనులకు వంద శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే జిఒ3ను రద్దు చేయడం విచారకరమన్నారు. జిఒ 3ను పునరుద్ధరించాలని కోరారు.

యాతంగూడలో ఫ్యామిలీ ఫిజీషియన్

ప్రజాశక్తి -భామిని

స్థానిక పిహెచ్‌సి పరిధిలో గల యాతంగూడలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ ఫణికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 52మందికి వైద్యపరీక్షలు చేశారు. గర్భిణులను, బాలింతలను పరీక్షించి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. బిసి, సుగర్ రోగులను తనిఖీ చేసి తగిన మందులు అందజేశారు. నీరసంగా ఉన్న గర్భిణులకు సబ్‌సెంటర్‌లోనే ఐవి సిలైన్ ఎక్కించారు. గ్రామస్తులకు మలేరియా స్ప్రేయింగ్, దోమతెరల వాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఫణికుమార్, సిహెచ్‌ఒ భాస్కరరావు, ఎఎన్ఎం సావిత్రి, ఎంఎల్‌పిహెచ్ మౌనిక, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత వైసిపికి లేదు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

కాంగ్రెస్ పార్టీని, నాయకులను విమర్శించే అర్హత వైసిపి నాయకులకు లేదని డిసిసి అధ్యక్షులు నిమ్మక సింహాచలం అన్నారు. మంగళవారం ఆయన గుమ్మలక్ష్మీపురంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న తనకు సిద్ధాంతం, రాజనీతి లేదని స్థానిక ఎంపిపి విమర్శించడం తగదన్నారు. సిద్ధాంతాలతో కూడుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. వైసిపి నాయకులకు రాజనీతి గానీ, రాజకీయ ఇంగితజ్ఞానం ఉంటే ఎంపిటిసి ఆరోపణలు ఎదుర్కొన్నప్పుడు మీ పార్టీ క్రమశిక్షణ చర్యలకు కింద తీసుకున్న నిర్ణయం ఏమిటని ప్రశ్నించారు. సాటి గిరిజన మహిళ అయిన వాలంటీర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే ఆమెకు భరోసా కల్పించకుండా నిర్లక్ష్యం వహించి ఎంపిటిసిని వెనకేసుకురావడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. వాలంటీర్‌పై అసభ్యకరంగా ప్రవర్తించిన ఎంపిటిసిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి అయినా నియోజకవర్గంలో ఏ ఒక్క అభివద్ధి పని అయినా చేశారా అని ప్రశ్నించారు. పూర్ణపాడు-లాబేసు వంతెన, గాంద్ర గెడ్డ, గుమ్మిడి గెడ్డ అభివృద్ధి పనులు ఇంత వరకు పూర్తి చేయలేదని విమర్శించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

జీపు జాతాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - సాలూరు

ఇచ్చాపురంలో ఈనెల 31న ప్రారంభమయ్యే జీపు జాతాను కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.శంకరరావు, మహిళా కన్వీనర్ పి.స్వప్న కోరారు. మంగళవారం జాతాకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆప్కాస్ వల్ల నష్టపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేస్తూ పార్వతీపురంలో చేపట్టనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

పాలకొండ రూరల్: మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్(ఆప్కాస్) సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ ఇవ్వాలని, ఈనెల 31 నుండి జూన్ 9 వరకు జరిగే రాష్ట్ర ప్రచార జాతాలను జయప్రదం చేయాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పాలకొండ నగర పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ పాలకొండ ఈనెల 31వ తేదీ సాయంత్రం ప్రచార జాతా రానుందని మున్సిపల్ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కరపత్ర ఆవిష్కరణలో చింతల సంజీవి, పడాల వేణు, చింతల సురేష్, శ్రీదేవి, మణి తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా పెట్రోల్‌బంకు తనిఖీలు

ప్రజాశక్తి - కురుపాం

మండల కేంద్రమైన కురుపాంలో గల సాయి బాలాజీ పెట్రోల్ బంకును కల్తీ పెట్రోలుతో పాటు డబ్బులకు తగ్గట్టుగా కొలతలతో పెట్రోలు వేయకుండా యజమానులు మోసగిస్తున్నారని గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ ఐటిడిఎ పిఒకు మూడుసార్లు ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు డిఎస్‌ఒ కెవిఎల్ఎన్ మూర్తి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతల్లో గానీ, పెట్రోల్ కల్తీ లేదని, అంతా సక్రమంగానే ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు మాట్లాడుతూ ఫిర్యాదు చేసిన వ్యక్తి లేకున్నా తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి అంతా బాగానే ఉంది అనడం సమంజసం కాదన్నారు. అమాయకులైన గిరిజనులు మోసగించడమేనన్నారు. గిరిజనులు వారు వెళ్లే గమ్యానికి సరిపడా పెట్రోల్ వేయించుకోగా, బంకు వారు తక్కువ చేసి వేయడంతో వాహనదారులు గమ్యం చేరకుండా మధ్యలో ఆగిపోయే పరిస్థితులు చాలా ఉన్నాయని అన్నారు. అలాగే పెట్రోల్ కూడా కల్తీ జరగడంతో ద్విచక్ర వాహనాలు పాడైపోయే సంఘటనలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. అటువంటి ఈ పెట్రోల్ బంకులో అధికారులు తనిఖీలు నిర్వహించి అంతా సక్రమంగా ఉన్నాయని అనడం సమంజసం కాదని తెలిపారు. అలా అంతా బాగున్నాయని చెప్పారంటే అమాయక గిరిజపేలను మోసగించడమే తప్ప మరొకటి కాదని అన్నారు.

పెట్రోలు బంకును పరిశీలిస్తున్న డిఎస్‌ఒ

అంబేద్కర్ భవనం కూల్చివేత దారుణం

ప్రజాశక్తి - పాచిపెంట

అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం కోసం మండల కేంద్రంలో గల అంబేద్కర్ భవనాన్ని కూల్చివేయడం దారుణమని అంబేద్కర్స్ ఇండియా మిషన్ (ఎఐఎం) ఉమ్మడి జిల్లాల కన్వీనర్ కెల్ల భీమారావు అన్నారు. ఆ స్థలంలో కొత్త అంబేద్కర్ భవనం మంజూరు చేయాలని స్థానిక ఎంపిడిఒ జి.ఉమామహేశ్వరి, తహశీల్దార్‌కు, మంగళవారం వినతిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు వెయ్యి కుటుంబాలు ఉపయోగంలో ఉన్న అంబేద్కర్ భవనాన్ని కూల్చి వేరే భవనం నిర్మించాలని చూడడం దారుణమన్నారు. దళితులకు కేటాయించిన స్థలంలో దళిత ప్రజలకే దక్కాలని డిమాండ్ చేశారు. అధికారుల తప్పుడు నిర్ణయాల వల్ల దళిత ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎఐఎం మండల నాయకులు కొండంగి చిరంజీవి, దళిత యువకులు పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వీరఘట్టం

అర్హులకే సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వి.కళావతి అన్నారు. మండలంలోని కుమ్మరిగుంటలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తొలుత గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలు గురించి లబ్ధిదారులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచి కె.పద్మావతి- లక్ష్మణరావు, ఎంపిపి డి.వెంకటరమణ నాయుడు, జెడ్‌పిటిసి జంపు కన్నతల్లి- ఉమామహేశ్వరరావు, ఎఎంసి ఉపాధ్యక్షులు పొట్నూరు లక్ష్మణరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం రూరల్: మండలంలోని బూర్జ సచివాలయం పరిధిలో స్థానిక అలజంగి జోగారావు ఆధ్వర్యాన గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. పెద్ద వీధిలో ప్రజలను కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు సవ్యంగా అందుతున్నదీ లేనిదీ తెలుసుకుని మీ అందరికీ మంచి చేయాలన్నదే తమ ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమని,ఇ ఎవరికి ఏ సమస్య ఉన్నా తక్షణ పరిష్కారం చేసి చూపడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, సర్పంచ్ జి.దాసు, ఎంపిటిసి సభ్యులు జి.చిన్నంనాయుడు, జెడ్పిటీసీ సభ్యులు మామిడి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, సర్పంచులు జి.అన్నం నాయుడు, ఎన్.రామకృష్ణ, ఎ.నారాయణరావు, కె.శ్రీనివాసరావు, బలగ శ్రీనివాసరావు, టి వెంకటరమణ, పి.శ్రీవాసరావు, వైసిపి సీనియర్ నాయకులు ఆర్వీ, పోల ఈశ్వర నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కళావతి

కవిరిపల్లిలో వాలంటీర్లకు వందనం

ప్రజాశక్తి- మక్కువ

మండలంలోని కవిరిపల్లిలో మంగళవారం వాలంటీర్లకు వందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి సభ్యులు మావుడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా వాలంటీర్లు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. అనంతరం వాలంటీర్లను సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మామిడి రంగునాయుడు, ఎంపిడిఒ దేవకుమార్, చెముడు వైసిపి నాయకులు భీమేశ్వరరావు, స్థానిక నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పాచిపెంట : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులు సారదులుగా పనిచేస్తున్న వాలంటీర్లే సీఎం జగన్మోహన్ రెడ్డి సేవా సైన్యం అని ఎంపీపీ బి ప్రమీల అన్నారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో జి ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో వాలంటీర్లను సన్మానించారు ఈ సందర్భంగా ఎంపీపీ ప్రమీల మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అర్హత ప్రామాణికంగా పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వాలంటీర్ల పాత్ర కీలకం అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు

మహిళా సిబ్బందినే నియమించాలి

ప్రజాశక్తి -గుమ్మలక్ష్మీపురం

గిరిజన సంక్షేమ శాఖలో జరిగే బదిలీల్లో గిరిజన బాలికల పాఠశాలలు, కళాశాలల్లో మహిళా ఉపాధ్యాయులు, అధ్యాపకులను నియమించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, జిల్లా నాయకులు తాడంగి సాయిబాబు కోరారు. గిరిజన సంక్షేమశాఖలో జరిగే బదిలీల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ బాలికల పాఠశాల, కళాశాల్లో పురుషులను నియమించొద్దన్నారు. బోధనేతర సిబ్బంది మహిళలనే నియమించాలని అన్నారు. గతంలో పలు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో, కళాశాలల్లో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని బదిలీలు జరపాలని కోరారు. అలాగే అన్ని రకాల డెప్యుటేషన్లు రద్దు చేయాలని కోరారు. అవసరమైనన్ని బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు చేపట్టాలని, సిఆర్‌టిలు, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయ, అధ్యాపకుల రెన్యువల్‌లోనూ బాలికల పాఠశాలల్లో, కళాశాలల్లో మహిళా ఉపాధ్యాయులు, అధ్యాపకులను నియమించాలని అన్నారు.

నేరాలు ఘోరాలు

అన్నను హతమార్చిన తమ్ముడు

ప్రజాశక్తి - కురుపాం

కుటుంబ కలహాలతో అన్ననే తమ్ముడు హత్యచేసిన సంఘటన మండలంలో జి.శివడ పంచాయితీ వేపమానుగూడలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ఎల్విన్‌పేట సిఐ పి.సత్యనారాయణ, ఇన్చార్జి ఎస్ఐ వి.షణ్ముఖరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సంఘటనా స్థలానికి చేరుకొని మతి దేహాన్ని పరిశీలించి గ్రామస్తులకు వేపమానుగూడకు చెందిన పాలక మిన్నారావుకు ఈనెల 20న వివాహమైంది. పెళ్లి ఖర్చుల నిమిత్తం అతన్న పాలక ఇండియా (30)తో గొడవలు తలెత్తాయి. దీంతో ఇండియాను తమ్ముడైన మిన్నారావు కత్తితో పొడిచి హతమార్చాడు. విషయం తెలుసుకున్న సిఐ, ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకొని హత్య జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వారు తెలిపారు.

మృత దేహాన్ని పరిశీలిస్తున్న సిఐ, ఎస్ఐ

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

కురుపాం : మండల కేంద్రంలో గల మంతినివలస కాలనీలో గ్యాస్ ద్వారా మంటలు వచ్చి ఇల్లు అగ్నికి ఆహుతైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు అందించిన వివరాలు ప్రకారం బచ్చల మోహనరావు ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి ఆహుతైందని తెలిపారు. బాధితులు అందించిన వివరాలు ప్రకారం రూ.2లక్షలు నగదు, బంగారం, వెండి ఆభరణాలు, టివి, ఫ్రిడ్జ్, కూలర్, ఫర్నీచర్ ఇంటిలో అన్ని వస్తువులు కూడా దగ్ధమయ్యాయని ఆ సమయంలో కుటుంబ సభ్యులు పని నిమిత్తం తాళం వేసి బయటికి వెళ్లడంతో ప్రాణ నష్టమేమీ జరగలేదని, అధికారులు స్పందించి నష్టపరిహారం వచ్చేలా చూడాలని కోరారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలార్పిన తర్వాత తహశీల్దార్ ఆర్. రమేష్ కుమార్, ఆర్ఐ పిఎల్‌వి ప్రసాద్ సందర్శించి, ఆస్తి నష్టం అంచనా వేసి పై అధికారులకు పంపించి నష్ట పరిహారం అందేలా చూస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

లారీ ఢీకొని ఆటో డ్రైవర్‌కు గాయాలు

పార్వతీపురంరూరల్ : సీతానగరం మండలం చిన్నబోగిలికి చెందిన బోనెల ఆనంద్ అనే ఆటో డ్రైవర్ మంగళవారం పార్వతీపురం నుండి చినబోగిలి వస్తుండుగా మరిపివలస కూడలిలో ఎదురుగా వస్తున్న లారీ అజాగ్రత్తగా నడపడం వల్ల ఆటోను బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో ఆటో బోల్తా పడి డ్రైవర్ ఆనంద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఔట్ పోస్ట్ పోలీసులు వివరాలు నమోదు చేశారు.

20లీటర్ల నాటుసారా సీజ్

పాచిపెంట : మండలంలోని దిగువ గొట్టూరు వద్ద 20లీటర్ల నాటుసారా సీజ్ చేసినట్లు ఎస్ఐ ఎంవి రమణ తెలిపారు. గొట్టూరులో నాటుసారా తయారు చేస్తున్నట్టు ముందస్తు సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. సేబి వెంకటరావు వంటసారా కాస్తూ పట్టుబడుగా కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. 20 లీటర్ల నాటుసారాతో సీజ్ చేయగా, 200 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేశారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

సీతంపేట : మండలంలోని మెట్టుగూడ వద్ద సవర మంగయ్య రోడ్డు దాటుతుండగా సీతంపేట నుంచి కొత్తూరు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. వెంటనే సీతంపేట ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ఎస్సై ఎ.నీలకంఠరావు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నారు.